Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 26 శనివారం సంపుటి : 28 సంచిక : 255

# జల సంరక్షణ ఉద్యమంలా సాగాలి

## - కలెక్టర్ తమీమ్ అన్సారీయ





అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 25):జిల్లాలో అన్నీవర్గాల ప్రజలను భాగస్వాములు చేసి నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ఆధ్వర్యంలో భూగర్భ జలాల పెంపుకు చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలపై ఎంపిడిఓలు, ఈఓ పిఆర్ అండ్ ఆర్ డి, ఎపిఓలు, ఎపిఎమ్ లు, ఆర్ డబ్ల్యూఎస్. ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడారు. జిల్లా అంటే నీటి సమస్య జిల్లాగా గుర్తుకు వస్తుందని, ఆ అభిప్రాయాన్ని మార్చేలా జిల్లాలో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి భూగర్భ జలాలు పెరిగేలా నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలో మొత్తం 57 గ్రామాలలో పరిమితికి మించి భూగర్భజలాలను వినియోగించినట్లు గుర్తించడం జరిగిందని, వీటిలోని కొన్ని గ్రామాల్లో రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్,ఎఫర్డ్ సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి వాటర్ బడ్జెట్ ప్రణాళికను రూపొందించాయని కలెక్టర్ తెలిపారు.ఇదే విధంగా జిల్లా లోని అన్నీ గ్రామా పంచాయతీల్లో ఎంత నీరు అందుబాటులో వుంది, ఎంత నీటిని వినియోగించడం జరుగుచున్నది, ఇంకా ఎంత నీటి అవసరం వుంది తదితర విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ ప్రణాళికలో భాగంగా గ్రామస్తులను భాగస్వాములను చేసి భూగర్భ జలాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఎ విధమైన కట్టడాలు అవసరం తదితర విషయాలను గ్రామస్తుల నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తప్పనిసరిగా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళిక రూపకల్పన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారం పాండ్ నిర్మాణాలు వంటి అనేక కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నదన్నారు.ఈ నిర్మాణాలపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, నీటి సంరక్షణ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను,ప్రజలను భాగస్వాములు చేసినప్పుడే నీటి సంరక్షణ కార్యక్రమాలు విజయవంతంగా అమలు జరుగుతాయని, సంబంధిత

2లో

## ఉచిత ఇసుక విధానం మరింత సరళం!



(అగ్ని ప్రతినిధి,అమరావతి) ఉచిత ఇసుక విధానాన్ని మరింత సరళం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉచిత ఇసుక పాలసీ 2024 లో సీనరేజి ఫీజు మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఈ మేరకు మైన్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయలను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎటువంటి రుసుము చెల్లించకుండ ఇసుకను నిర్మాణ అవసరాలకు తీసుకు వెళ్ళేలా ఆదేశాలు ఇచ్చారు. నిర్మాణ రంగం వలన ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక

2లో

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి



- దామచర్ల సత్య

అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 25) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొండేపి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్, దామచర్ల సత్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటుచేసి,కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు విద్యా, వైద్యంతో పాటు ఐదు లక్షల వరకు ప్రమాద బీమా కల్పించడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కష్టంలో, నష్టంలో పసుపు జెండా పట్టే కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ సొంతమని సత్య అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాద బీమా కింద 102 కోట్ల రూపాయలు, సహజ మరణం ఇతర సమస్యలకు 18 కోట్లు, కార్యకర్తల పిల్లల చదువులు కోసం రెండు కోట్ల 35 లక్షల రూపాయలు ఖర్చుచేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని దామచర్ల సత్య తెలిపారు. అక్టోబర్ 26 నుండి జరగబోవు సభ్యత్వ కార్యక్రమాన్ని నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో పెద్ద ఎత్తున చేపట్టి విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సత్య పిలుపునిచ్చారు.

## టూ టౌన్ ఎస్ఐ గా రాజ మోహన్




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25): మార్కాపురం టు టౌన్ ఎస్ఐ గా డాక్టర్.రాజమోహన్ రావు ను నియమించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఈయన గతంలో మార్కాపురం సర్కిల్ పరిధిలో పిఎస్ఐగా రెండు నెలలు శిక్ష పొందారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మార్కాపురం సర్కిల్ ఆఫీసులో సిఐ సుబ్బారావు ని కలిసి

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# జల సంరక్షణ ఉద్యమంలా సాగాలి

మొదటి పేజి తరువాయి

అధికారులు తమ భాధ్యతగా భావించి నీటి సంరక్షణ కార్యక్రమాలు వంద శాతం అమలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 33 వేల ఇంకుడు గుంతల నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మండలానికి 1000 ఇంకుడు గుంతలు నిర్మించేలా లక్ష్యాన్ని నిర్దేశించడంతో పాటు ఒకే రోజున జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో నమూనా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి అ గ్రామ ప్రజలకు నీటి సంరక్షణ ఆవశ్యకత, ఇంకుడు గుంత యొక్క ప్రయోజనాలను తెలియ చేసేలా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు అలాగే జిల్లాలోని ప్రతి ప్రభుత్వ భవనం పై రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు తయారుచేయాలని కలెక్టర్ సూచించారు. పారం పాండ్ నిర్మాణాల ఆవశ్యకతను, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచి పారం పాండ్ నిర్మాణాలను జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో భూగర్భ జలాలు పెరిగేలా కేంద్ర ప్రభుత్వం జల శక్తి అభియాన్ కార్యక్రమం ద్వారా అనేక నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాలసభ్యులను కూడా భాగస్వాములను చేయడం జరిగిందని, అదే విధంగా నేడు జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల్లో కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు సూచించారు. జిల్లాలో భూగర్భ జలాలు పెంపొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాలు వంద శాతం అమలు జరిగేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రూపొందించిన జిల్లా, విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళిక గురించి రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి వెంకట బాబు రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారం పాండ్ నిర్మాణాలు, క్యాటిల్ షేడ్స్ నిర్మాణాల గురించి డ్వామా ఇంజనీరింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తొలుత డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేలా జిల్లా నీటియాజమాన్య సంస్థ ద్వారా చేపట్టనున్న ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంపాండ్ నిర్మాణాలు వంటి కార్యక్రమాల పై వివరించగా, భూగర్భ జలాల శాఖ డిడి విద్యాసాగర్ జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితులు, వాటిని పెంపొందించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, డి ఆర్ డి ఎ, మెప్మా, ఏపిఎంఐపి పిడి లు వసుంధర, రవికుమార్,రమణ మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్ అండ్ ఆర్ డి, ఎపిఓలు, ఎపిఎమ్ లు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట బాబూరావు, నవీన్, సార్డ్స్ ప్రతినిధి సునీల్, తదితరులు పాల్గొన్నారు

## ఉచిత ఇసుక విధానం మరింత సరళం!

మొదటి పేజి తరువాయి

పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంది ప్రభుత్వం. ఇందులో భాగంగా సీనరేజీ ఫీజు, మెరిట్ అన్ శాండ్, డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు. దీనివల్ల స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుంది అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌నూ పటిష్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇసుక లభ్యతను పెంచేలా ప్రస్తుత ఇసుక పాలసీలో మార్పులు చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. ఉచిత ఇసుక పై ఉన్న పన్నులు, స్వయంగా ఇసుక తవ్వకం, తరలింపు, ఇసుక లభ్యం కానీ జిల్లాలో స్టాక్ యార్డుల ఏర్పాటు.. విజిలెన్స్ మానిటరింగ్ పై విధివిధానాలు మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్.. చెక్ పోస్టుల వద్ద పటిష్ట తనిఖీలకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# టూ టౌన్ ఎస్ఐ గా రాజ మోహన్

మొదటి పేజి తరువాయి

రిపోర్ట్ చేశారు. కాగా ఈయన 2014 బ్యాచ్ కి చెందిన ఎస్ఐ అయితే ఉన్నత విద్య ను అభ్యసించడంకొరకు సెలవులో ఉండి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పీహెచ్ డీ. పూర్తిచేసి డాక్టరేట్ పట్టాను పొందారు. పోలీస్ శాఖలో అధికారిగా ఉండి ఉన్నత విద్యను అభ్యసించడంతోఉన్నతాధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# ట్రాఫిక్ ఎస్ఐ గా సిహెచ్ ఆహరోన్ నియామకం

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25): జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం ట్రాఫిక్ ఎస్ఐగా సిహెచ్ అహరోన్ నియమితులయ్యారు. ఈయన ఒంగోలు ట్రాఫిక్ నుండి మార్కాపురం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావును మర్యాద పూర్వకంగా కలిసి రిపోర్ట్ చేశారు.అయ్యారు.గతంలో ఇతను మార్కాపురం సబ్ డివిజన్ లో పలు స్టేషన్ లలో వివిధ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్,ఎఎస్ఐ గా పని చేశారు.

# పాఠశాలకు జిరాక్స్ మిషన్ వితరణ




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజ్జలకొండ (గ్రామం) నందు 2008-09 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సాదం వీరనారాయణ, వి. నాగ అంజయ్య ,ఐ .సాయి లోకేష్ ,నారు బాపన్ రెడ్డి ,జె .చిన్ననాసరయ్య, వై .నాగేశ్వరరావు లు పాఠశాలకు 20వేల రూపాయల విలువైన నకలు ముద్రణ యంత్రం (జిరాక్స్ మిషన్) వితరణ చేశారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రామాంజనేయ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

పంతులు
మోన్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వాసవి విద్యానికేతన్ విద్యార్థిని




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25): చీరాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ అండర్ 14 విభాగంలో స్థానిక వాసవి విద్యానికేతన్ కు చెందిన సి హెచ్ హేమలత ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్, డైరెక్టర్ కే రంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రంగయ్య, ఏ ఒ రంజిత్, పి ఈ టీ లు ఆంజనేయులు, లాజర్ లు హేమలతను అభినందిస్తూ రాష్ట్ర స్థాయి లో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. పోటీలలో పాల్గొన్న హర్షిణి సాయి, దివ్య, వర్షితలను కూడా ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు అభినందించారు.

## వంద సభ్యత్వాలు చేసిన బీజేపీ నాయకులకు సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25) :బీజేపీ సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగాసాగుతోంది. వంద సభ్యత్వాలు చేసిన బీజేపీ నాయకులను పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు,సహ ఇన్చార్జి దేవిశెట్టి చంద్రశేఖర్ లు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 100 సభ్యత్వాలు పూర్తిచేసిన కార్యకర్తలకు, నాయకులకుచిరు సన్మానం చేయడం జరిగిందని కృష్ణారావు తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలు పదిమంది, క్రియాశీలక సభ్యత్వం అర్హత పొందినట్లు ఆయన అన్నారు. అనంతరం ఇంకా కావాల్సిన సభ్యత్వాల గురించి చర్చించి ప్రతిరోజు ఆఫీసులో అందుబాటులో ఉండే నాయకుల పేర్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దెల లక్ష్మి, ఎం చిన్నయ్య, కామేశ్వరరావు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన గిద్దలూరు జర్నలిస్టులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 25): పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో గిద్దలూరు ప్రెస్ క్లబ్ తరపున జర్నలిస్టులు జగన్నాథ్ రెడ్డి( టీవీ 5) మోహన్ బాబు (మహా న్యూస్), ఆచారి ( 6టీవీ) రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు రూరల్ సి ఐ రామకోటయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు రాక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేయటం నా సర్వీసులో చూడలేదన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని రక్తదానం చేయటం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం చేసిన జర్నలిస్టులను గిద్దలూరు అర్బన్ సి ఐ సురేష్, రూరల్ సి ఐ రామకోటయ్య, పలువురు నాయకులు అభినందించారు.



## 28 న విజయవాడ ఆంధ్ర రత్న భవన్ లో జిల్లా కాంగ్రెస్ సమావేశం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

అగ్నిన్యూస్,పొదిలి (అక్టోబర్ 25): ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలతో ఏపీసీసీ చీఫ్ వై.యస్. షర్మిల రెడ్డి ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల కు విజయవాడలో ని ఆంధ్ర రత్న భవన్ లో భేటీ కానున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా లోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన నియోజకవర్గ పార్టీ బాధ్యులు, జిల్లా, రాష్ట్ర స్థాయి వివిధ పార్టీ కమిటీల్లో ఉన్నవారు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు హాజరుకావాలని సైదా కోరారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థ గత నిర్మాణం,జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యలు, వాటి పరిష్కారానికి పార్టీ తరఫున చేయబోయే ఉద్యమాలు తదితర అంశాలు మీద పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్ .షర్మిలారెడ్డి , ఏఐసీసీ సహాయ కార్యదర్శి ఏపీ ఇంచార్జ్ పాలక్ వర్మ దిశ నిర్దేశం చేయనున్నట్లు షేక్ సైదా తెలిపారు. ఈ సమావేశానికి ఒంగోలు ,కొండేపి,సంతనూతలపాడు, దర్శి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెంఅసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ బాధ్యులు బాధ్యత తీసుకొని సకాలంలో ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు అందరూ హాజరయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## షరతుల భూములను పరిశీలించిన తహసిల్దార్



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25): పట్టణ పరిధిలో వివాదంలో ఉన్న దళితుల భూములను తహసిల్దార్ చిరంజీవి శుక్రవారం పరిశీలించారు. డిప్రెషన్ క్లాస్ షరతులు భూముల్లో సాగు రైతుల నుండి తహసిల్దార్ వివరాలు సేకరించారు. సర్వే నెంబర్ 1475 లో ఉన్న 41.50 ఎకరాల భూమిని సర్వే చేసి ఆ భూముల సరిహద్దు రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేసి వారి స్టేట్మెంట్లను రికార్డు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరిహద్దులు రైతులతో ఏకపక్షంగా తీర్మానాలు చేశారంటూ దళితులు ఆరోపణలు చేయడంతో పాటు, ప్రాణమైన వదులుతాం కాని భూములు వదలమంటూ వారు మీడియాకు స్టేట్మెంట్ ఇచ్చారు.జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద జరిగే విచారణకు ఇరు వర్గాలు హాజరుకావాలని తహసిల్దార్ తెలిపారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం



### - 25 శాతం రాయితీ తో శనగ విత్తనాలు పంపిణి

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 25) : రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో అగ్రికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధి గా కృష్ణ కిషోర్ పాల్గొని రైతులకు శనగ విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్ లో గిద్దలూరు నియోజకవర్గంలో రైతులు అత్యధికంగా శనగ పంటలు వేస్తుండటంతో వారి అవసరాలను గుర్తించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు ఎటువంటి కొరత లేకుండా నియోజకవర్గంలో 6 800 క్వింటాల శనగ విత్తనాలు అందుబాటులోకి తేవడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీ బాలాజీ నాయక్, మండల ఏపీఓ లు, గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గోన్నారు.

## మెగా రక్త దాన శిబిరంలో బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 25):పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం పురస్కరించు కుని పట్టణ, రూరల్, అర్బన్ సి ఐ లు ఏర్పాటు చేసిన కార్యక్రమములో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఎంతో మంది వ్యక్తుల ప్రాణాలు కాపాడడానికి దోహదం చేసిన వాళ్ళు అవుతారని ప్రతి పౌరుడు దేశం పట్ల, సమాజం పట్ల అంకిత భావంతో ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం లో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని రక్త దానం చేయడం సంతోషకరమని వారు తెలిపారు.

## బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించిన ఎస్ఐ రవీంద్రారెడ్డి



అగ్ని న్యూస్,కంభం (అక్టోబర్ 25): బేస్తవారిపేట మండలం చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ఎస్ఐ రవీంద్రారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 35 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యంకలిగి ఉన్నా, అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పేద విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల (అక్టోబర్25): పెద్దదోర్నాల మండల పరిధిలోని కొత్తూరు, తిమ్మాపురం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి తన సొంత నిధులు 40 వేల రూపాయలు వెచ్చించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 100మంది విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు,ప్లేట్లు, టూత్ బ్రష్ లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తమవంతుగా తమ సొంత నిధులు విచ్చించి సహాయ సహకారాలు అందించడం హర్షనీయమన్నారు.అదేవిధంగా ప్రజలందరూ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే పేద విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా అత్యున్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు మంచి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ బి మస్తాన్ నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు కే. నతానియల్, రెహనా బేగం, రాము నాయక్ సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు,భాష,దాసు,సర్దార్, విజయ్, ఇబ్రహీం, నారాయణ,, తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని వ్యక్తి మృతి కేసు నమోదు

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 25) మండలంలోని బొడిచర్ల గ్రామానికి చెందిన గాయం సాంబ శివారెడ్డి( 36) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇతనికి ఒక సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది, రోడ్డు ప్రమాదం తర్వాత, ఎలాంటి పని చేయలేక, ఇంట్లోనే ఉంటున్నట్లు సమాచారం.తన భార్య కూలి పనులకు వెళ్లి వచ్చిన డబ్బుల తోటి సంసారం నడుపుతుంది. ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నారు.సాంబశివరెడ్డి మందు కు అలవాటు పడి తన భార్యను చీటికిమాటికి డబ్బులు అడుగుతూ, తన భార్య డబ్బులు ఇవ్వకపోతే నానా బూతులు తిట్టి, అక్రమ సంబంధాలు అంట కడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ క్రమంలో సాంబ శివరెడ్డి తన భార్యను డబ్బులు అడిగినట్లు, తన భార్య వెంకట దీప్తి నా దగ్గర డబ్బులు లేవు అని చెప్పగా, సాంబశివారెడ్డి తనకు డబ్బులు ఇవ్వలేదని తన భార్య మీద అలిగి ఇంట్లోకి వెళ్లి తలుపులు కిటికీలు మూసుకొని, స్లాబ్ కు ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.ఫిర్యాది వెంకట దీప్తి ఇచ్చిన రిపోర్టు మేరకు మార్కాపురం రూరల్ పిఎస్ ఎస్ఐ అంకమ్మ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# తాళం వేసిన ఇంటిలో చోరీ

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 25): రైల్వే స్టేషన్ ప్రాంతంలో రాత్రి వేళ పోలీసుల పహారా ఉన్నప్పటికీ రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో కొప్పరపు రమేష్ బాబు ఇంటిలో చోరీ జరిగింది.ఆయన తాను నివసిస్తున్న ఇంటికి తాళం వేయగా వైఎస్సార్ జిల్లా కాశీనాయన మండలం నరసాపురం కు చెందిన గోపవరపు ప్రసాద్ అనే వ్యక్తి మారు తాళంతో తాళం తీసి ఇంట్లో దొంగతనం చేస్తూ దొరికోపోయాడుప్రసాద్ గతంలో కడప జిల్లాలో పలు చోరి కేసుల్లో నిందితుడు.

# నిరుపయోగంగా ప్రజా మరుగుదొడ్లు - అవస్థలు పడుతున్న ప్రజలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 25): పట్టణంలోని కుమ్మరాం కట్ట సెంటర్ లో ప్రజల సౌకర్యార్థం ప్రజా మరుగుదొడ్లు నిర్మించారు. ప్రస్తుతం ఆ మరుగుదొడ్లునిరుపయోగంగా మారి ఉపయోగంలో లేకుండా పోయాయి.చుట్టుపక్క పల్లెల నుంచి ప్రజలు గిద్దలూరు పట్టణానికి అవసరాల నిమిత్తం వచ్చినప్పుడు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.లక్షల రూపాయలు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉపయోగంలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# కరివెన సత్రం సలహాదారులుగా నియమితులైన టియన్ జగన్ కు ఆత్మీయ సత్కారం



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 25):పట్టణానికి చెందిన జాతీయ సైన్స్ అవార్డు గ్రహీత టియన్ జగన్ బ్రాహ్మణ కరివెన సత్రాల సలహాదారు గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం టీ జగన్నాద్ ని బ్రాహ్మణ సంఘాల పెద్దలు గోపాలుని హరిహర రావు, ప్రముఖ న్యాయవాది పురాణం సుబ్రమణ్యం , ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస శాస్త్రి, శివాలయం మాజీ చైర్మన్ కేశవ రావ్, ఆడిటర్ నాగరాజు, అగ్ని న్యూస్ అధినేత కాళంరాజు రామకృష్ణ, సాధన విద్యా సంస్థ ల డైరెక్టర్ జి ఎల్.రమేష్ బాబు, నారాయణాచార్యులు,ఎక్స్ సర్వీస్ సంఘం నేత శేష సాయి , శ్రీనివాస్ , సోమయాజుల రామకృష్ణ, బొడ్డుపల్లి గోపాల కృష్ణ, సాక్షి విలేకరి గోపాలుని నర్సింహారావు లతో పాటు పలువురు ప్రముఖులు కలిసి అభినందించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు.

## పురుగు మందుల దుకాణాలలో తనిఖీ




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 25): దోర్నాల మండలంలోని పురుగు మందుల దుకాణాలను అంతర్గత తనిఖీ బృందం అధికారి దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ శుక్రవారం పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో దుకాణల రిజిస్టర్స్, బిల్ బుక్స్,ధరల పట్టిక లను పరిశీలించి, అనుమతి ఉన్న కంపెనీపురుగు మందుల నేరైతులను విక్రవించాలని,తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని, అనుమతి లేని పురుగు మందులను రైతులకు అమ్మినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు.అలాగే ఎప్పటికప్పుడు రిజిస్టర్స్ రాయాలని తెలిపారు.

## పరిసరాల శుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 25): ఆశా,ఆరోగ్య కార్యకర్తలు పరిసరాల శుభ్రత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ జగదీష్ తెలిపారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెక్టార్ మీటింగ్ లో డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా భారీ వర్షాల నేపథ్యంలో మురుగు కాలువలలో నీరు ఎక్కువగా ఉండి దోమల వ్యాప్తి పెరుగుతుందని కావున ఆశా కార్యకర్త ఆరోగ్య కార్యకర్త తమ తమ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రజలలో దోమల వ్యాప్తి అరికట్టుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటిలో నీరు నిల్వ ఉంచకునే వాటిని ప్రతి శుక్రవారం శుభ్రపరచుకోవాలని ఇంటి ముందు మురుగు కాలువలో నీరు ఎప్పటికప్పుడు పారే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడిన కొబ్బరి బోండాలు,పాత టైలర్ నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి అధికమవుతుందని వాటిని వెంటనే తొలగించి ఏర్పాట్లు చేయించాలని డాక్టర్ జగదీష్ కోరారు.అదేవిధంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా విస్తృతంగా వర్షాలు కురవడంతో అతిసార నివారణ కొరకు ప్రతి ఆశా కార్యకర్త ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలని,అదేవిధంగా మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని ఏమైనా అతిసార వ్యాధులు ఉన్నట్లయితే వెంటనే 108 కు కాల్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపాలని కోరారు. విధులలో నిర్లక్ష్యం వహించి అతిసార ప్రబలాటానికి కారణమైతే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు ఆఫీసర్ రమేష్, మలేరియా హెల్త్ సూపర్వైజర్ ఇజ్రాయిల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సుభాని, మహిళా సూపర్వైజర్ దుర్గాంబ, ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో గూడెం వాసులకు ఉచిత మెగా వైద్య శిబిరం



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(అక్టోబర్ 25): పెద్దదోర్నాలలోని అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగుంట్ల గూడెం, పోతన్న గూడెం, అయ్యన్న కుంట, కొర్రప్రోలు, పెద్ద మంతనాల గూడెంలకు చెందిన చెంచు గిరిజనులకు నల్లగుంట్ల గూడెం నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి డాక్టర్ శంకర్ రెడ్డి - మెడికల్ ఆఫీసర్, జనరల్ విభాగం, డాక్టర్ కవిత వి. ఎన్. టి విభాగం, రంగా హాస్పిటల్ కు చెందిన గైనకాలజీ డాక్టర్ లావణ్య, గౌస్ మొహిద్దిన్ సి. హెచ్. ఓ, కొర్రప్రోలు వారు విచ్చేసి వైద్య శిబిరానికి హాజరైనటువంటి చెంచు గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించినారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది.సుమారు 100 మంది పైగా గూడెం వాసులు ఈ కార్యక్రమాన్ని పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో ఏ. వేణు - సబ్ డి.ఎఫ్.ఓ, దోర్నాల, ఏ. ప్రసన్న జ్యోతి - ఎఫ్.ఆర్.ఓ, కొర్రప్రోలు , ఎస్.కె . అన్వర్ బాష - ఎఫ్.ఎస్.ఓ, ఫారెస్ట్ బీటు అధికారులు డి. ఎన్. ఎం.లు.. ఏ. ఎన్. ఎం.లు, వైద్య సిబ్బంది హజరైనారు.

## పోలీస్ చట్టాలపై అవగాహన అవసరం



**- ఎస్ఐ చౌడయ్య**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 25):పోలీస్ అమరవీరుల వారోత్సవాలలోభాగంగా శుక్రవారం పోలీస్ చట్టాలపై ఎస్ ఐ చౌడయ్య చైతన్య హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసులు ఎన్నడు ముందు ఉంటారన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన దొంగతనాలు జరిగిన ఘర్షణలు చెలరేగిన పోలీసులు హాజరై పోలీసు చట్టం ప్రకారం చర్యలు చేపడతామన్నారు. అనంతరం పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

## సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)